

# తెలివైన వాడి పొరపాటు

గ్రామాలు ఎక్కువగా ఉన్న ఓ చిన్న రాజ్యం సింహపురి. ఒక్క రాజధాని నగరం తప్పితే, రాజ్యంలో చెప్పుకోదగ్గ పెద్దనగరం ఏదీ లేదు. ఆ రాజ్యపు ప్రభువు నరేంద్రవర్మ గొప్ప పరిపాలనా దక్షుడు. ప్రతి గ్రామానికి ఒక సమర్థుడైన వ్యక్తిని గ్రామాధికారిగా నియమించి, గ్రామాలలో పాలన సక్రమంగా జరిగేటట్టు జాగ్రత్తలు తీసుకున్నాడు. గ్రామాధికారులకు, మహామంత్రికి మధ్య సమన్వయకర్తగా ప్రతి పది గ్రామాలకు ఒక రాజోద్యోగిని నియమించాడు. గ్రామాధికారులు, రాజోద్యోగులకు జవాబుదారిగా ఉంటే, రాజోద్యోగులు మహామంత్రి ఆధ్వర్యంలో పని చేసేవారు. రాజ్యమంతా ఎటువంటి అరాచకాలు లేకుండా సుభిక్షంగా ఉండేది.

కొల్లూరి సోమశంకర్

రాజ్యపు ఈశాన్యదిశలోని పది గ్రామాలకు ప్రతినిధిగా దివాకరుడనే రాజోద్యోగి ఉండేవాడు. దివాకరుడు వీలైనప్పుడల్లా తన పరిధిలోని పది గ్రామాలను సందర్శిస్తూ, గ్రామాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూండేవాడు. తన సునిశిత బుద్ధితో ఆయా గ్రామాల సమస్యలను పరిష్కరిస్తూండేవాడు. గ్రామాల అభివృద్ధిలో, మిగిలిన రాజోద్యోగుల కంటే, దివాకరుడు మంచి ఫలితాలను తేగలిగాడు. తద్వారా మహారాజు ఆదరణకు, ప్రశంసలకు పాత్రుడయ్యాడు.

దివాకరుడు రాజాభిమానం సంపాదించుకోడం, ఇతర ఉద్యోగులలో కొంతమందికి కంటగింపుగా మారింది. వారిలో ధూమకేతు, దిలీపుడు అనే ఇద్దరు దివాకరుడిపై ఈర్ష్య పెంచుకుని, అతడిని కించపరచడానికీ, మహారాజు దృష్టిలో అతడిని లోకువ చేయడానికీ ప్రయత్నిస్తూండేవారు. దివాకరుడు జాగరూకుడై వ్యవహరిస్తుండడంతో వారికి అయువంటి అవకాశమేదీ చిక్కక, వారు తీవ్రమైన నిరాశకు గురయ్యారు.

ఆ సంవత్సరం రాజ్యంలో అనుకోకుండా దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. మహామంత్రి ఆ స్థానంలోని రాజోద్యోగులనందరినీ తన మందిరంలో సమావేశపరచాడు. కరువు నివారణకు చేపట్టవలసిన చర్యలు గురించి వారితో చర్చించాడు. ప్రతీ గ్రామానికి, ఆయా గ్రామాల భౌగోళిక పరిస్థితులను బట్టి తీసుకోవాల్సిన చర్యలను వారంతా కలిసి రూపొందించారు. వాటిని అమలు పరచడానికి తగిన ప్రణాళికలను తయారు చేశారు. వాటిని రాజ్యంలోని ప్రతీ గ్రామానికీ పంపి, వాటిపై గ్రామాధికారుల సూచనలు, సలహాలు సేకరించదలచారు. అలాగే తమ గ్రామ పరిస్థితులకు తగ్గట్టుగా, తమకు తోచిన పరిష్కారాలను సూచించవలసిందిగా గ్రామాధికారులను కోరాలని నిర్ణయించారు. ఓ పక్షం రోజుల తర్వాత తిరిగి సమావేశమై, కరువు నివారణకు రాజోద్యోగులు, గ్రామాధికారులు విడివిడిగా సూచించిన చర్యలలో ఉత్తమమైనవి ఎన్నుకుని, ఒక కార్యాచరణ పథకం రూపొందించాలని మహామంత్రి నిర్ణయించాడు.

దివాకరుడు కార్యాలయంలోని తన గదిలో కూర్చుని తన పరిధిలోని పది గ్రామాలకు పంపాల్సిన ప్రణాళికలను ఒక

## తేనెటీగ సంగతులు

తేనెటీగ తన శరీరం బరువు కంటే మూడు వందల రెట్ల బరువును మోయగలదు. ఇలాంటి విన్యాసం చేయాలంటే సాధారణమైన బరువున్న మనిషి కనీసం ముప్పై ఐదు టన్నుల బరువును మోయవలసి వుంటుంది.

— వి.హిమజ

వరుస క్రమంలో సిద్ధం చేసుకున్నాడు. వాటిపై అయా గ్రామాధికారుల చిరు నామాలు రాయబోతున్నంతలో, ఓ భటుడు వచ్చి మహామంత్రి అత్యవసరంగా రమ్మన్నారనే కబురు తెలిపాడు. దివాకరుడు తాను చేస్తున్న పనిని ఆపి, వెంటనే మహామంత్రి మందిరానికి వెళ్లాడు. ఇదే అదనుగా భావించిన ధూమకేతు, దిలీపుడు దివాకరుడి గదిలో ప్రవేశించారు. ఒక గ్రామం కొరకు ఉద్దేశించిన ప్రణాళిక, మరో గ్రామం ప్రణాళికలా మారిపోయేలా, ప్రణాళికల వరుస క్రమాన్ని తారుమారు చేశారు. ఏమీ ఎరుగని వారిలా తమ గదుల్లోకి జారుకున్నారు. జరిగినదేది తెలియని దివాకరుడు వాటిని యథాతథంగా అయా గ్రామాలకు పంపించి వేశాడు. అయితే ధూమకేతు, దిలీపుడు దివాకరుడి గదిలో తచ్చాడడం, ప్రణాళికల వరుస క్రమాన్ని మార్చడం ఆస్థాన విదూషకుడు రహస్యంగా గమనించాడు. వెంటనే ఈ విషయాన్ని మహారాజుకి తెలియజేశాడు. జరిగినదంతా గోప్యంగా ఉంచమని నరేంద్రవర్మ విదూషకుడిని పిలిచి చూద్దామని మహారాజు నిశ్చయించుకున్నాడు. ఆరోజు సాయంత్రం దివాకరుడు తన మిత్రుడు మహేంద్రుని ఇంటికి వెడుతుంటే, దారిలో పానశాల వద్ద, మద్యం సేవించి ముచ్చటించుకుంటున్న ధూమకేతు, దిలీపుడు కనిపించారు. వారి మాటలలో తన ప్రస్తావన రావడంతో, అక్కడే పొంచి వుండి వారి మాటలను జాగ్రత్తగా వినసాగాడు. వారి సంభాషణ ద్వారా వారు పన్నిన కుతంత్రం బయటపడింది. వారు తనని చూడకుండా, అక్కడ నుంచి తప్పుకుని తన మిత్రుడు ఇంటికి చేరాడు దివాకరుడు. తనకు అత్యంత నమ్మకస్తుడు, ఆప్తుడైన మహేంద్రుడుకి జరిగినదంతా చెప్పి, తనకు సహాయ పడవలసిందిగా కోరాడు. మహేంద్రుడు చేయాల్సిన పనిని అతడికి వివరించి, తన అశ్వాన్నిచ్చి, వెంటనే తన పరిధిలోని పది గ్రామాధికారులను కలుసుకోమని పంపాడు దివాకరుడు.

ముందుగా నిర్ణయించబడ్డ రోజున మహారాజు, మహామంత్రి, రాజోద్యోగులు, గ్రామాధికారులు రాజసభలో సమావేశమయ్యారు. దివాకరుడు అభాసుపాలై, మహారాజు కోపానికి గురైతే చూసి ఆనందించాలని ఆతృతగా సభకు వచ్చారు - ధూమకేతు, దిలీపుడు. అందరు గ్రామాధికారుల సూచనలు, సలహాలు విన్నాక, ఆఖరున దివాకరుడి పరిధిలోని పది గ్రామాల గురించి చర్చ జరిగింది.

ఆ పది గ్రామాధికారుల తరఫున సుమంతుడనే గ్రామాధికారి మాట్లాడుతూ



..... "ప్రభూ! తొలుత మాకు అందిన ప్రణాళికలను చూసి మేము ఆశ్చర్యపోయాం. ఎందుకంటే అవేవీ మా గ్రామాలకు సంబంధించినవి కావు. వేరే గ్రామాల సమస్యలపై మా సూచనలు అనవసరమని తలచి రాజధానికి రావడం వ్యర్థమని భావించాము. 'కడు సమర్థుడుగా పేరు పొందిన దివాకరుడు పొరపడ్డాడా' అని కూడ మాకు సందేహం కల్గింది. కాని మరునటి రోజున దివాకరుడి ప్రత్యేక దూత వచ్చి ప్రణాళికలను తారుమారుగా పంపడంలోని ఆంతర్యాన్ని వివరించాడు. మా స్వంత గ్రామాల అభివృద్ధిని కాంక్షిస్తూ, మేము తరచూ దేశం విస్తృత ప్రయోజనాలను విస్మరిస్తున్నామని దివాకరుడు మమ్మల్ని హెచ్చరించాడు. రాజ్యం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే, అన్ని ప్రాంతాలు విశేషంగా పురోగతి సాధించాలి. ఏ ఒక్క ప్రాంతమో మెరుగైన ఫలితాలు సాధిస్తే చాలదు. అందువల్ల ఈసారి మమ్మల్ని ఇతర గ్రామాల సమస్యలకు పరిష్కారాలు సూచించవలసిందిగా కోరాడు. ఆ సమస్యలపై మేము బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా స్పందించి తగిన పరిష్కార మార్గాలను సూచించాము. ఈ సదవకాశాన్ని మాకు కల్గించిన దివాకరుడికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం-" అంటూ ముగించాడు.

ఇదంతా విన్న ధూమకేతు, దిలీపుడు నిర్ఘాంతపోయారు. వారు మహారాజుకు ఏదో చెప్పబోయేంతలో...మహారాజు కలుగజేసుకుని... "మీ ఇద్దరు దివాకరుడు సభ ముగిసిన తర్వాత, నా అంతరంగిక మందిరంలో నన్ను కలుసుకోండి" అని ఆదేశించి సభను చాలించాడు. మహారాజు ఆజ్ఞ ప్రకారం, ధూమకేతు, దిలీపుడు, దివాకరుడు మహారాజు అంతరంగిక మందిరానికి వెళ్లారు. నరేంద్రవర్మ ధూమకేతు, దిలీపుడితో..." మీ పన్నాగం బయటపడింది. దివాకరుడి ప్రణాళికలను తారుమారు చేసింది మీరేనని నాకు తెలుసు. మీలాంటి అసూయపరులకు నా ఆస్థానంలో చోటు లేదు" అంటూ వారిని పదవులలో నుంచి

ఆ రోజుల్లో రంగూన్‌కి చాపపడవలో ప్రయాణం చేసిన తెలుగు వ్యక్తి శ్రీ మల్లాడి సత్యలింగం నాయకరు. 20 లక్షల ఆస్తి సంపాదించి 8 లక్షల్ని దానధర్మాలకి వినియోగించిన గొప్ప దానశీలి.

భారతీయ జ్ఞానపీఠ్ అవార్డును రూపొందించిన వారు శ్రీమతి రమాజైన్. 1944లో ఆమె భారతీయ జ్ఞానపీఠ్‌ని స్థాపించి 1975 వరకు తనే అధ్యక్షురాలిగా ఉన్నారు. 1965లో ఈ తొలి జ్ఞానపీఠ్ అవార్డు ప్రసిద్ధ మలయాళీ కవి శంకర కురూప్‌కి లభించింది.

## 'మార్క్‌ట్వేన్-గొడుగు'

ప్రఖ్యాత అమెరికన్ రచయిత మార్క్‌ట్వేన్‌కి ఓ పాత గొడుగు వుండేది. దాన్ని వదిలించుకోవాలని చూశాడు. మొదట ఒక చెత్తబుట్టలో వేశాడు. కానీ అయన నౌకరు ఆ గొడుగును ఓ నూతిలో పారవేశాడు. ఎవరో బాగు చేయడానికి ఆ నూతిలో దిగినవాడు అది మార్క్‌ట్వేన్ గొడుగని గుర్తించి భద్రంగా తెచ్చి అయన దగ్గర చేర్చాడు. ఎన్ని విధాల వదిలించుకోవాలని చూసినా మళ్ళీ ఆ గొడుగు తన దగ్గిరకే చేరటం చూసి, చివరకి ఓ నదిలో పారేసి చేతులు దులుపుకున్నాడు మార్క్‌ట్వేన్

-శ్రీసింధు

తొలగించాడు. నేరమంతా దిలీపుడిదేనని ధూమకేతు, తప్పంతా ధూమకేతుదేనని దిలీపుడు మహారాజుతో మొరపెట్టుకున్నారు. నరేంద్రవర్మ వారిద్దరినీ క్షమించక, కొరత వేయించాడు.

తర్వాత దివాకరుడివైపు తిరిగి... ''ప్రణాళికలు తారుమారైనట్లు నువ్వెలా తెలుసుకున్నావు'' అని ప్రశ్నించాడు. బదులుగా దివాకరుడు పానశాల వద్ద తాను యాదృచ్ఛికంగా విన్న సంభాషణను మహారాజుకు వివరించాడు. ''ఒకవేళ నువ్వు ఆ దారిలో వెళ్ళకపోతే, వారి కుట్ర గురించి నీకు తెలిసేది కాదు కదా, మరి అప్పుడేం చేసేవాడివి'' అని అక్కడే ఉన్న మహామంత్రి అడిగాడు. అందుకు దివాకరుడు ''మంత్రివర్యా! గ్రామాధికారులకు పంపిన ప్రతి సందేశము, వారికీ అందిందా, లేదా అని ధృవీకరించుకునే అలవాటు నాకున్నది. తద్వారా జరిగిన పొరపాటు కొంత ఆలస్యంగా నాకు తెలిసి ఉండేది. అప్పుడైనా గ్రామాధికారులకు అదే సూచన చేసి ఉండేవాడిని'' అంటూ వినయంగా సమాధానమిచ్చాడు దివాకరుడు.

ఈ జవాబు విన్న మహారాజు... ''భేష్! దివాకరా, భేష్! తెలివైనవాడు పొరపాటు చేసినా, దాన్ని దిద్దుకుంటాడు. అటువంటి తప్పులు మళ్ళీ చేయకుండా జాగ్రత్త పడతాడు. మూర్ఖుడు పొరపాటు చేసినా, దాన్ని ఒప్పుకోడు. పైగా ఆ తప్పును ఎదుటివారిపై మోపుతాడు. పొరపాటు చేసినప్పటికీ, దాన్ని నీ సమయస్ఫూర్తితో దిద్దుకున్నందుకు నిన్ను అభినందిస్తున్నాను...'' అంటూ తన మెడలోని రత్నహారాన్ని దివాకరుడికి బహుమతిగా ఇచ్చాడు. తగిన చర్యలు చేపట్టడంతో, ఆ రాజ్యంలో కరువు నివారించబడింది. తిరిగి సుభిక్షత నెలకొంది.